క్లుప్తంగా

నేడు మంత్రి రోజా పర్యటన

నగరి : రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్‌కే రోజా గురువారం పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉదయం 10.30 గంటలకు నగరిలో నిర్వహించే 'నా దేశం నా మట్టి' నియోజకవర్గ స్థాయి భారీ ప్రదర్శన కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగిస్తారు. సాయంత్రం 4 గంటలకు పుత్తూరు మున్సిపాలిటీ 1వ వార్డు పల్లూరు సచివాలయ పరిధిలో కట్టకింద రామకృష్ణాపురంలో నిర్వహించే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారు.

అభయాంజనేయ స్వామి ఆలయ పనుల పరిశీలన



ఆంజనేయ స్వామికి పూజలు చేస్తున్న విజయానంద రెడ్డి

గంగాధర నెల్లూరు: మండలంలోని వీరకనెల్లూరు గ్రామంలో కొలువైన శ్రీ అభయాంజనేయ స్వామిని బుధవారం ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి దర్శించుకున్నారు. అలాగే పద్మసరస్సు మధ్యలో నిర్మించిన భారీ ఆంజనేయ స్వామికి పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన ఆలయ నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

కార్యకర్తకు నివాళి

శ్రీరంగరాజపురం : మండలంలోని పెద్దతయ్యూరు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ అభిమాని గిరికుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. బుధవారం పెద్దతయ్యూరులో జరిగిన గిరికుమార్ కర్మక్రియల్లో ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానందరెడ్డి పాల్గొన్నారు. అనంతరం గిరికుమార్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. సర్పంచ్ వరదమ్మ, ఎంపీపీ సరిత, నాయకులు పాల్గొన్నారు.

చెరుకు తోట దగ్ధం



వెదురుకుప్పం: మండలంలోని పెరుమాళ్లపల్లె సమీపంలో బుధవారం మధ్యాహ్నం జరిగిన అగ్నిప్రమాదంలో రాజారెడ్డికి చెందిన చెరుకు తోట దగ్ధమైంది. చెరుకు తోటపై విద్యుత్ తీగలు వేలాడుతుండడంతో ప్రమాదం సంభవించిందని బాధిత రైతు చెప్పారు. సుమారు ఎకరన్నర తోట కాలిబూడిదైనట్లు వాపోయాడు. పుత్తూరు అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. ఆదుకోవాలని బాధితుడు వేడుకున్నాడు.

నేడు వైఎస్సార్‌సీపీ సమావేశం

పాలసముద్రం : మండలకేంద్రం పాలసముద్రం హైస్కూల్లో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో గురువారం సమావేశం నిర్వహిస్తామని మండల కన్వీనర్ తులసి యాదవ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉప ముఖ్యమంత్రి కుమార్తె కృపాలక్ష్మి పాల్గొని దిశానిర్దేశం చేస్తారన్నారు. ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ డైరెక్టర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

చికిత్స పొందుతూ..

గంగాధర నెల్లూరు: రోడ్డు ప్రమాదంలో గాయపడిన నెల్లేపల్లె గ్రామానికి చెందిన వినాయకం కుమారుడు జగన్మోహన్(21) సీఎంసీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. పోలీసుల కథనం మేరకు.. చిత్తూరు-పుత్తూరు జాతీయ రహదారిలో మంగళవారం రాత్రి కొటార్లపల్లె వద్ద రెండు బైక్‌లను కారు ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు యువకులు గాయపడిన విషయం విదితమే. నెల్లేపల్లెకు చెందిన జగన్మోహన్ రాణిపేట సీఎంసీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడని, మరో ఇద్దరి యువకుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు.

నివాళి



జయమ్మకు నివాళులు అర్పిస్తున్న కృపాలక్ష్మి

వెదురుకుప్పం: మండలంలోని పెరుమాళ్లపల్లెలో బుధవారం వృద్ధురాలు జయమ్మ మృతి చెందారు. ఈ విషయం తెలిసి ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి కుమార్తె కృపాలక్ష్మి స్థానిక నాయకులతో కలిసి గ్రామంలో పర్యటించి జయమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా పెరుమాళ్లపల్లె దళితవాడలో మృతి చెందిన చెంగయ్యకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆమె వెంట మండల అధ్యక్షుడు పద్మనాభరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సుకుమార్, సింగిల్‌విండో అధ్యక్షుడు లోకనాథరెడ్డి, నాయకులు ఉన్నారు.

అవగాహన ర్యాలీ

పాలసముద్రం : నా మట్టి- నాదేశంలో భాగంగా బుధవారం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఉపాధిహామీ సిబ్బంది, ఎంపీపీ శ్యామల, ఎంపీడీఓ ప్రేమ్‌రాజ్ కుమార్ అధ్యక్షతన అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన అమర వీరుల స్ఫూర్తితో దేశ రక్షణ, అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ అంకితం అవుదామని పిలుపునిచ్చారు. అనంతరం సేకరించిన మట్టిని తీసుకుని ఢిల్లీకి పంపుతామని తెలిపారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ కమిటీ చైర్మన్ శివప్రకాష్ రాజు, తహసీల్దార్ బాబు, ఏపీఓ మార్గరేట్ పాల్గొన్నారు.

జగమేలు తల్లి.. సిరికల్పవల్లి



నగరి: కూష్మాండదుర్గగా..



ఓంశక్తిగా త్రిశూలం



నింద్ర: లలితా త్రిపుర సుందరిగా



కార్వేటినగరం: అన్నపూర్ణదేవిగా



పుత్తూరు: గాజుల అలంకరణలో



అన్నపూర్ణగా



శాకాంబరీదేవిగా



అన్నపూర్ణగా



పుష్పపల్లకిలో..



లలితాత్రిపుర సుందరిగా

- ఆలయాలకు పోటెత్తుతున్న భక్తులు
- వివిధ రూపాల్లో భక్తులను కటాక్షిస్తున్న అమ్మవారు

నగరి : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా అమ్మవార్లకు వివిధ అలంకరణలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. బుధవారం అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులను కటాక్షించారు. నగరి మండలంలోని బుగ్గఅగ్రహారం కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలోని అన్నపూర్ణాదేవి సన్నిధిలో శరన్నవరాత్రుల్లో భాగంగా అమ్మవారికి కూష్మాండదుర్గ అలంకరణ చేయగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించుకున్నారు. పట్టణ పరిధిలో కామాక్షిసమేత కరకంతేశ్వర ఆలయంలోని కామాక్షిదేవికి అర్చకులు దుర్గాప్రకాష్ ప్రత్యేక పూజలు నిర్వహించి మారియమ్మ అలంకరణ చేశారు. మహిళలు అధిక సంఖ్యలో హాజరై కుంకుమ పూజలు చేశారు. కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారి ఉత్సవమూర్తికి మోహినీ అలంకరణ చేయగా మూలవర్లకు పుష్పాలంకరణ చేశారు. ఓంశక్తి ఆలయంలో ప్రత్యేక దీపపు పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. త్రిశూలాన్ని అమ్మవారి రూపంలో అలంకరించారు.

నింద్రలో..

నింద్ర: మండలంలోని కేఆర్ పాళెంలో ఉన్న మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో నాలుగోరోజు అమ్మవారు లలితా దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. సాయంత్రం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు.



పుత్తూరు: మీనాక్షీదేవి అలంకరణలో ద్రౌపదీదేవి లోకాలనేలే ఓంకార రూపివమ్మ

కార్వేటినగరం: శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు బుధవారం శ్రీబంగారమ్మ అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ఉభయదారులైన ధనుంజయ వర్మ, మునిరామరాజు కుటుంబ సభ్యులు అమ్మవారికి సమర్పించిన పట్టు వస్త్ర, సుగంధ భరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో సుందరంగా అలంకరించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు కే.ప్రసాద్, ఏర్పాట్లను పర్యవేక్షించారు. అలాగే ఆలత్తూరు సమీపంలో వెలసిన ముత్యాలమ్మ ఆలయంలో, ద్రౌపదీ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేపట్టారు.

శ్రీరంగరాజపురంలో..

శ్రీరంగరాజపురం : మండలంలోని తయ్యూరు పాయికట్టు ఆరిమాకులపల్లిలో వెలసిన శ్రీఆరిమాని గంగమ్మ అమ్మవారు శ్రీరాజరాజేశ్వరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. పురవీధుల్లో ఊరేగింపుగా వచ్చిన అమ్మవారికి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమానికి ఉభయకర్తలుగా ఎంపీపీ సరిత, సర్పంచ్ వరదమ్మ తదితరులు వ్యవహరించారు.

పాలసముద్రంలో..

పాలసముద్రం: మండలంలోని బలిజకండ్రిగలో వెలసిన చెవుటి గంగమ్మ, నొచ్చిలి గ్రామంలో వెలసిన గిరిరాజ కన్యకా పరమేశ్వరీ అమ్మవారు శాకాంబరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

గంగాధర నెల్లూరులో..

గంగాధర నెల్లూరు: మండల కేంద్రంలో వెలసిన అల్లి యల్లమ్మ తల్లి నాలుగో రోజు పచ్చయమ్మన్ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

వెదురుకుప్పంలో..

వెదురుకుప్పం: మండలంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసిన రాజరాజేశ్వరిదేవి అమ్మవారు నాలుగోరోజు శ్రీ లలితాత్రిపురసుందరీ దేవిగా భక్తులను కటాక్షించారు. ఈ సందర్భంగా అమ్మవారిని వెండి ఆభరణాలు, పట్టు వస్త్రాలతో పాటు వివిధ రకాల పుష్పాలతో ఆకర్షణీయంగా అలంకరించారు.

మీనాక్షీదేవిగా ద్రౌపదీదేవి

పుత్తూరు రూరల్: పట్టణంలోని ఆరేటమ్మ, ద్రౌపదమ్మ, కామాక్షమ్మ, కన్యకాపరమేశ్వరి ఆలయాల్లోని అమ్మవార్లను వివిధ రూపాల్లో అలంకరించి, భక్తులు దర్శనభాగ్యం కల్పించారు. ద్రౌపదీదేవిని మీనాక్షిదేవిగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక కన్యకాపరమేశ్వరీదేవిని గాజులతో విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.

'నోరు అదుపులో పెట్టుకో అనితా'

- నిజాయితీకి మారుపేరు డిప్యూటీ సీఎం నారాయణస్వామి
- టీడీపీ నేతలపై నిప్పులు చెరిగిన ఎస్సీ నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి గోపి

కార్వేటినగరం: అడ్డూ అదుపు లేకుండా నోరు పారేసుకుంటున్న టీడీపీ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత నోరు అదుపులో పెట్టుకోవాలని, లేనిపక్షంలో తీవ్రపరిణామాలు తప్పవని జిల్లా కార్యదర్శి గోపి, సర్పంచ్ సుందర్‌రాజ్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. డిప్యూటీ సీఎం నారాయణస్వామిపై టీడీపీ నాయకులు అవాకులు చవాకులు పేలడం మానుకోవాలని హెచ్చరించారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ఉన్నతస్థాయిలో ఉండడం జీర్ణించుకోలేక, టీడీపీ నాయకులు, ప్రజాధనం దోపిడీ చేసిన చంద్రబాబును వెనకేసుకుంటూ నీతికి, నిజాయితీకి మారుపేరుగా ఉంటున్న నారాయణస్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మంచిది కాదన్నారు. అనంతరం ఎస్సీ సెల్ నాయకుడు, సర్పంచ్ సుందర్ రాజ్ మాట్లాడుతూ టీడీపీ మునిగిపోయే నావలాంటిదని, తండ్రి జైల్లో, కొడుకు ఢిల్లీలో ఉన్నారని, అలాంటి పార్టీని నమ్ముకుని విర్రవీగుతున్న వారు నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మండల కన్వీనర్ శేఖర్‌రాజు, మండల కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు ధనుంజయవర్మ, పవన్, ఎంపీటీసీ దేశమ్మ, మాజీ సర్పంచ్ అమీద్, మాజీ ఎంపీటీసీ పురుషోత్తం రాజు, మాజీ సింగిల్‌విండో డైరెక్టర్ ఏకాంబరం, శేఖర్ పలువురు పాల్గొన్నారు.

కోచింగ్ క్యాంప్ ప్రారంభం

నగరి : స్థానిక కేవీకే మైదానంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి 8వ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు సంబంధించిన కోచింగ్ క్యాంపు ప్రారంభమైంది. మంత్రి ఆర్కేరోజా సోదరుడు రామ్‌ప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఈ క్యాంపును ప్రారంభించారు. ఈ నెల 21వ తేదీ వరకు కోచింగ్ క్యాంపు జరుగుతుందని, 22వ తేదీ నుంచి 24వ తేదీ వరకు రాష్ట్ర స్థాయి పోటీలు జరుగుతాయని జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి బాలాజీ తెలిపారు. రాష్ట్ర బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారి నేతృత్వంలో పోటీలు జరుగుతాయని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు డి.గోపి, పీడీలు ఎస్ఆర్ మణి, చంద్ర, శ్రీనివాసతేజ, నాయకులు కృష్ణమూర్తి, యాకోబు, సలీం తదితరులు పాల్గొన్నారు.



కోచింగ్ క్యాంపును ప్రారంభిస్తున్న రామ్‌ప్రసాద్‌రెడ్డి

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

కార్వేటినగరం: పురాతన ఆలయాల అభివృద్ధి సీఎం జగనన్న ప్రభుత్వంతోనే సాధ్యమైందని జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ ధనుంజయవర్మ అన్నారు. బుధవారం స్థానిక కాశీ విశ్వేశ్వర ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఏడేళ్లుగా నిర్మాణ దశలో ఉన్న పురాతన ఆలయానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి కృషితో దేవదాయ శాఖ ద్వారా ప్రస్తుతం రూ.66 లక్షలు నిధులు మంజూరు అయినట్లు, అలాగే స్కంధపుష్కరిణిలో రూ.1.20 లక్షలతో నీరాలి మండప నిర్మాణం, అదే విధంగా టీటీడీ కల్యాణ మండపంలో అదనపు గదుల నిర్మాణానికి రూ.1.20 లక్షలు, స్కంధపుష్కరిణి సమీపంలో కుమారగిరిపై వెలసిన శ్రీసుబ్రమణ్యస్వామి ఆలయ అభివృద్ధికి రూ.1.10 లక్షలు, అదేవిధంగా టీటీడీ ఆధ్వర్యంలో గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న ఆలయాలకు రూ.40 లక్షలు నిధులు మంజూరు చేయించిన ఘనత ఉప ముఖ్యమంత్రికే దక్కిందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ

చోరీ కేసులో ఇద్దరికి జైలు శిక్ష

నగరి : నగరి, నింద్ర మండలాల్లో పలు చోరీలకు పాల్పడిన వారికి నగరి కోర్టు ఇన్‌చార్జ్ జడ్జి వి.గోపాలకృష్ణ బుధవారం జైలుశిక్ష విధించారు. నగరి పట్టణం ప్రకాశం రోడ్డులోని కావ్యా సూపర్ మార్కెట్‌లో చోరీ, గోల్డెన్ సిటీలోని ఓ ఇంట్లోని బీరువాను పగులగొట్టి చోరీ, నింద్రలో బైక్ చోరీకి పాల్పడిన బెంగళూరుకు చెందిన అశోక్ (24), సంపత్ (29)ను పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. బుధవారం కేసు విచారణకు రాగా అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామశాంతి వాదనలు వినిపించారు. అనంతరం జడ్జి వి.గోపాలకృష్ణ ముద్దాయిలకు 10 నెలల జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ.100 చొప్పున జరిమానా విధించినట్లు సీఐ సురేష్ తెలిపారు. కోర్టు కానిస్టేబుల్ నవీన్‌కుమార్ ముద్దాయిలను చిత్తూరు జైలుకు తరలించారు.



ముద్దాయిలను జైలుకు తరలిస్తున్న కానిస్టేబుల్

పుత్తూరులో టీడీపీ నాయకుల దౌర్జన్యం

పుత్తూరు రూరల్: ప్రశాంతంగా ఉన్న పుత్తూరు పట్టణంలో టీడీపీ నాయకులు బుధవారం దౌర్జన్య కాండకు దిగి, ఉద్రిక్తత పరిస్థితులను నెలకొల్పారు. పట్టణంలో ఎలాంటి ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహించరాదన్న ఆంక్షలు ఉన్నా అవేవీ పట్టించుకోకుండా బయటి వ్యక్తులను పిలిపించి ర్యాలీ నిర్వహించడానికి ప్రయత్నించారు. దీన్ని అడ్డుకున్న పోలీసులపై తిరగబడుతూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంతకుముందు స్థానిక తెలుగుదేశం నాయకులను హౌస్ అరెస్ట్ చేసి, పరిస్థితిని పోలీసులు అదుపు చేశారు. టీడీపీ నాయకులు ముందస్తు ప్రణాళికలో భాగంగా నింద్ర, విజయపురం, వడమాలపేట, నగరి నుంచి కొంతమందిని పోగు చేసి స్థానిక ఆర్డీఎం గేటు నుంచి ర్యాలీగా బయలు దేరారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడి వెళ్లి ర్యాలీకి అనుమతులు లేవని, తిరిగి వెళ్లిపోవాలని చెప్పడంతో వారిపైనే తిరగబడ్డారు. కొందరు వెళ్లిపోతున్నట్లు చెప్పి మోటర్ సైకిళ్లపై అంబేడ్కర్ సర్కిల్ వద్దకు చేరుకుని నినాదాలు చేశారు.



పోలీసులతో వాగ్వాదం చేస్తున్న టీడీపీ నాయకులు

కేసు నమోదు..

పుత్తూరు పట్టణంలో ఆంక్షలను ఉల్లంఘిస్తూ ర్యాలీలో పాల్గొన్న కొంతమందిని అదుపులోకి తీసుకొన్నట్లు డీఎస్పీ వై.శ్రీనివాసరావు తెలిపారు. వీరంతా ఇతర ప్రాంతాలకు చెందిన వారని, వీరిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేసినట్లు తెలిపారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ



భూమిపూజ చేస్తున్న మంత్రి రోజా

పుత్తూరు రూరల్: మండలంలోని కట్టకిందరామకృష్ణాపురంలో రూ.24 లక్షల అభివృద్ధి పనులకు మంత్రి రోజా భూమిపూజ చేశారు. రూ.15 లక్షలతో సిమెంట్ రోడ్డు, రూ.9 లక్షలతో డ్రైనేజీ పనులను ప్రారంభించారు. స్థానికంగా గుర్తించిన చిన్నచిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కెఎల్ఎన్‌రెడ్డి, చైర్మన్ హరి, వైస్ చైర్మన్ జయప్రకాష్, వైస్ ఎంపీపీ మునస్వామిరెడ్డి, ఎంఎల్‌ఓ దిలీప్‌మొదలి, కౌన్సిలర్లు గుణశేఖర్, ఏకాంబరం, హేమలత, చిట్టిబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు మనోహర్‌రెడ్డి, లారీమోహన్, మోహన్‌రెడ్డి, ప్రసాద్, ఈశ్వరయ్యయాదవ్, దేవేంద్రరెడ్డి, కుమార్‌రెడ్డి, కడియాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు సహకరించండి





సమావేశంలో మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ శేఖర్, హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు

- మండలమీట్‌లో ఎంపీపీ శ్యామల

పాలసముద్రం : మండలంలో అభివృద్ధి పనులు చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని ఎంపీపీ శ్యామల, జెడ్పీటీసీ సభ్యుడు అన్నబగన్ తెలిపారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ప్రేమ్‌రాజ్ కుమార్, తహసీల్దార్ బాబు సమక్షంలో సర్వసభ్య సమావేశం జరిగింది. కార్యక్రమంలో ఎంపీపీ శ్యామల మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తయ్యేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్ మాట్లాడుతూ వనదుర్గాపురం గ్రామ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి, డిజిటల్ అసిస్టెంట్ బయట ప్రాంతంలో ఉంటున్న ఓ వ్యక్తి చెప్పినట్లు పని చేస్తున్నారని, ఇప్పటికైనా వారి పని తీరు మార్చుకుని బాధ్యతగా పని చేసేలా చూడాలని అధికారులను కోరారు. విద్యుత్ శాఖ ఏఈ వరదరాజు మాట్లాడుతూ వ్యవసాయానికి తొమ్మిది గంటల విద్యుత్ సక్రమంగా అందిస్తున్నామని చెప్పారు. డిప్యూటీ సీఎం నారాయణ స్వామి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటించినప్పుడు ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ఆయన దృష్టికి వచ్చిన విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. సీడీపీఓ వినితశ్రీ మాట్లాడుతూ మాతాశిశు మరణాల నియంత్రణకు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులకు మంచి పౌష్టికాహారంతో కూడిన జగనన్న సంపూర్ణ పోషణ కిట్లు అందిస్తున్నామని చెప్పారు. ఎంఈఓ గిరిజ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. నాడు-నేడు ద్వారా స్కూళ్లను అభివృద్ధి చేయడంతో విద్యార్థులకు మౌలిక వసతులు, ఉచితంగా జగనన్న విద్యా కానుక, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ కమిటీ చైర్మన్ శివప్రకాష్, వైస్ ఎంపీపీ పుష్ప, ఎంపీటీసీ గోవిందరాజ్, లిఖిత, కోఆప్షన్ మెంబర్ జ్ఞానవేలు, ఐకేపీ ఏపీఎం ఫరీద్‌మస్తాన్, వైద్యాధికారి వసంతి, ఏఓ ఢిల్లీప్రసాద్, హౌసింగ్ ఏఈ మధు, సర్పంచులు పాల్గొన్నారు.

సింహ వాహనంపై లక్ష్మీనారాయణుడు

గంగాధర నెల్లూరు: మండలంలోని వేపంజేరి గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ నారాయణస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం సింహ వాహనంపై స్వామివారు పురవీధుల్లో విహరించారు. ఉదయం శ్రీదేవి, భూదేవి సమేతుడైన స్వామివారికి ఆస్థాన మండపంలో ప్రధాన అర్చకులు మాధవన్ దశరథి ప్రత్యేక పూజలు చేపట్టారు. వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల మధ్య తిరుమంజనం సేవ నిర్వహించారు. సాయంత్రం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి సింహ వాహనంపై ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టీ శ్రీధర్ సుమిత్ర దంపతులు, అడ్వొకేట్ వాసు, మేనేజర్ నల్లా వెంకటేష్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

పుత్తూరులో 'జగనన్నకు చెబుదాం' రేపు

పుత్తూరు రూరల్: స్థానిక వైఎస్సార్ సర్కిల్ వద్ద గల కార్తిక్ ఫంక్షన్ హాలులో శుక్రవారం ఉదయం 10 గంటలకు జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీలు, కోఆప్షన్ మెంబర్లు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు విధిగా హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యం

- పేదలకు మెరుగైన వైద్యం అందించడానికే జగనన్న ఆరోగ్య సురక్ష
- ఎంపీపీ అనిత



శిబిరాన్ని తనిఖీ చేస్తున్న డాక్టర్ రవిరాజు

కార్వేటినగరం: ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎంపీపీ లత అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆర్కేఎస్సార్ ఉన్నత పాఠశాల ఆవరణలో సర్పంచ్ ధనంజయవర్మ ఆధ్వర్యంలో చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలకు జాతరను తలపించేలా జనం వచ్చి వైద్యసేవలు పొందుతున్నారని తెలిపారు. అలాగే రోగులు కంటి అద్దాలు, కేస్ షీట్లను పంపిణీ చేశారు. అనంతరం అంగన్‌వాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను ఎంపీపీ, నాయకులు, అధికారులు పరిశీలించారు. గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన్న చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మండల కన్వీనర్ శేఖర్‌రాజు, కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్‌రెడ్డి, ఎంపీడీఓ మోహన్‌మురళి, ఐసీడీఎస్ సీడీపీఓ పద్మసునంద, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

గంగాధరనెల్లూరులో..

గంగాధర నెల్లూరు: మండలంలోని నెల్లేపల్లి గ్రామంలో సర్పంచ్ గంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎంపీడీఓ శ్రీదేవితో కలిసి ఎంపీపీ అనిత బుధవారం ప్రారంభించారు. శిబిరంలో స్పెషలిస్ట్ డాక్టర్లచే వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. అనంతరం కంటి పరీక్షలు చేసుకున్న వారికి ఉచితంగా కంటిఅద్దాలు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బేబి, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు వెంకట రెడ్డి, వైస్ సర్పంచ్ రవీంద్రరెడ్డి, వైద్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పుత్తూరులో..

పుత్తూరు రూరల్: రాష్ట్ర జగనన్న ఆరోగ్య సురక్ష పథకానికి విశేష స్పందన లభిస్తోందని మున్సిపల్ చైర్మన్ ఎ.హరి తెలిపారు. బుధవారం స్థానిక జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఆరేటమ్మ కాలనీ సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. శిబిరంలో వైద్యసేవలు అందించి, వృద్ధులకు కళ్లద్దాలు, హెల్త్‌కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిషనర్ కెఎల్ఎన్‌రెడ్డి, వైద్యసిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

పేదలకు సేవలందించడంలో నిర్లక్ష్యం వద్దు

నగరి : రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని డీఐవో డాక్టర్ రవిరాజు అన్నారు. బుధవారం ఆయన మున్సిపల్ పరిధిలోని పుదుపేట నార్త్ సచివాలయ పరిధిలో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్‌లో నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శిబిరానికి వచ్చే రోగులకు జగనన్న సురక్ష కిట్లు ఇవ్వడంలో గానీ, మందులు సరఫరాలో గానీ వైద్యసిబ్బంది అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. శిబిరంలో పాల్గొన్న రోగుల సంఖ్య, చేసిన పరీక్షలు తదితర అంశాలపై ఆరాతీశారు. వచ్చేసే ప్రతి రోగికి పరీక్ష వివరాలు, మందులు జగనన్న సురక్ష బ్యాగుల్లో వేసి అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. శిబిరాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తామని

నింద్రలో..

నింద్ర: మండలంలోని పాదిరి గ్రామంలో బుధవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ దీప ప్రారంభించారు. శిబిరంలో పాల్గొన్న వారికి డాక్టర్లు వైద్యసేవలు అందించి మందులు ఉచితంగా అందజేశారు. అలాగే 40 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శుభ, సచివాలయ మండల కన్వీనర్ బాబురెడ్డి, మండల కన్వీనర్ వేణురాజు, సింగిల్‌విండో అధ్యక్షుడు మునికృష్ణారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

విజయపురంలో..

విజయపురం (నగరి) : అందరికీ సంపూర్ణ ఆరోగ్యం అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తోందని డాక్టర్ సోమశేఖర్ అన్నారు. బుధవారం ఇల్లత్తూరులో సర్పంచ్ దీపిక అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులతో పాటు కంటి అద్దాలు ఉచితంగా అందించారు. స్థానిక నాయకులు, వైద్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



జీడీనెల్లూరు: మాట్లాడుతున్న ఎంపీపీ అనిత



హెల్త్‌కార్డులు పంపిణీ చేస్తున్న కమిషనర్, చైర్మన్



గర్భిణులకు సీమంతం చేస్తున్న ఎంపీపీ, సీడీపీఓ



నింద్ర: పాదిరిలో మాట్లాడుతున్న ఎంపీపీ



వైద్య శిబిరంలో డాక్టర్లు, వైద్య బృందం